
# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

– ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి




**హాలియా, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో నల్గొండ జిల్లా మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం యొక్క విశిష్టత అని,యం.సి కోటిరెడ్డి గారు పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. గారు పేర్కొన్నారు.



మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం | 23 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 5

# అలసత్వంతో.. నష్టం అపారం..!!



- రైతుల పుట్టి ముంచుతున్న ప్రకృతి వైపరీత్యాలు
- లబోదిబోమంటున్న అన్నదాతలు
- తడిసిన ధాన్యంతో తలలు పట్టుకుంటున్న వైనం
- కేంద్రాలలో సరిపడ పట్టాలు లేక నీళ్లపాలైన వరి దిగుబడులు
- తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలంటూ అన్నదాతల డిమాండ్



**సూర్యాపేట ఏప్రిల్ 22 (మనం ప్రతినిధి):** అన్నదాతలు.... ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకుందామంటే ఆకాల వర్షం...... వారికి శాపమై కుర్చుంది..... ఒకపక్క ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వారం గడుస్తున్న కొనుగోలు చేయకపోవడంతో.... ఈ దుస్థితి ఏర్పడిందని కొందరు రైతులు వాపోతున్నారు..... జిల్లాలో కోతలు ప్రారంభమై 20 రోజులు దాటినప్పటికి..... ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించి వారం.... రోజులు దాటిన... నేటికి అధికారులు కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యంలో తేమ శాతాన్ని గుర్తించలేక పోయారు...... అంటే నిర్వహకుల బాధ్యత రహిత్యమేంటో అర్థం చేసుకోవచ్చు.... నిర్వహకుల అలసత్వం కారణంగానే ప్రకృతి వైపరీత్యాలకు అన్నదాతలు బలికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది....

దీంతో కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తరలించి రోజులు గడుస్తున్న కూడా నేటికి కొనుగోలు చేయకపోవడం రైతులకు శాపంగా మారింది...... రాశులు పోసుకుని పడిగాపులు కాస్తున్న రైతులకు..... వనరుడు కూడా అన్నదాతలపై కన్నెర్ర చేశాడు..... శుక్రవారం రాత్రి కురిసిన ఈదురు గాలితో కూడిన వర్షం రావడంతో కొనుగోఓలు కేంద్రాలలో ఉన్న ధాన్యం చాలా వరకు నీటితో తడిసి ముద్దయింది..... ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని అధికారులు...... సకాలంలో కొనుగోలు ప్రారంభించి ఉంటే

ఇంత నష్టం ఉండేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కురిసిన వర్షం అధిక భాగం టేకుమట్ల, రామవరం, యండ్లపల్లి తో పాటు ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని పాతర్లపాడు, కందగంట్ల కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలు తీసుకుఇచ్చిన వరి ధాన్యం..

2లో...

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

- ఈద్గా వద్ద ముస్లీంల సామూహిక ప్రార్థనలు
- ముస్లిం సోదరులకు పలు రాజకీయ పార్టీల నాయకుల శుభాకాంక్షలు



**హుజూర్‌నగర్, ఏప్రిల్22 (మనం ప్రతినిధి):** మత సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లీంలు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహ్మద్ గౌసుద్దీన్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రపంచశాంతి వర్ధల్లాలని, హిందూ, ముస్లింలు సోదరభావంతో మెలగాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్ష లను తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎస్.కె బాజీవుల్లా, ఎం.డి అజీజ్‌పాషా, మన్సూర్‌అలీ, షఫీ, అస్రఫ్‌అలీ, ఎస్.డి రఫీ, ఎస్.డి మున్ను, సాధిక్, షఫీ, ఎస్.కె సైదా,రఫీ, సిరాజ్, జానీపాషా, రషీద్, మొయిన్, సద్దాం, గౌస్, తదితరులు పాల్గొన్నారు..

వివరాలు 2లో

# భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ ప్రతీక : మంత్రి



**సూర్యాపేట, ఏప్రిల్ 22 (మనం ప్రతినిధి):** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక తెలంగాణ రాష్ట్రమని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ ఈద్గాలో మంత్రి జగదీష్‌రెడ్డి ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... కులమతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా ఒకరినోకరు గౌరవించుకునే సాంస్కృతి సంప్రాధాయాల పండుగ రంజాన్‌అని గుర్తు చేశారు. 30 రోజుల పాటు ముస్లీం సోదరులు కఠోర ఉపవాస దీక్షను చేపట్టడం అల్లాపై వారికున్న భక్తిని పెంపోందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారికంగా అన్ని మతాల పండుగలను చేస్తు, వారి అభిమానాన్ని చూరగొంటున్నారని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలను తెలంగాణ సర్కార్ ప్రవేశ పెట్టిందని, ముఖ్యంగా మైనార్టీ గురుకుల పాఠశాలలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో మత విద్వేశాలు లేకుండా ప్రతి ఒక్కరు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని గుర్తు చేశారు. అనంతరం అలై బలై అంటు ఒకరికరు అలింగనం చేసుకుని పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని పలు మసీద్‌లలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి..

2లో...

# భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ ప్రతీక : మంత్రి





( మొదటి పేజీ తరువాయి)

నమాజు చేశారు. ఈ సందర్భంగా ఈద్గా, పలు మసీద్‌లలో ముస్లీం సోదరులకు శుభకాంక్షలు తెలిపిన వారిలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, డి సిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వెస్ చైర్మన్ పుట్ట కిషోర్, జడ్పీటిసి జీడీ బిక్షం, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు. తుంగతుర్తిలో రంజాన్ పండుగ సందర్భంగా మండల పరిధిలో పలు గ్రామాలలోని ముస్లీం సోదరులు మసీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నవాజు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నాయకులు రాములు గౌడ్, రమేష్ గౌడ్, సైదులు, శ్రీనివాస, శుభాష్, ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.తిరుమలగిరిలో ముస్లీంలకు పవిత్రమైన పండుగ రంజాన్‌ను శనివారం ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని ఈద్గాల నందు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి శుభకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లీంలకు శుభకాంక్షలు తెలిపినవారిలో బిఆర్ఎస్ నాయకులు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి, కొమ్మినేని సతీష్‌కుమార్, నర్వోత్తమ్‌రెడ్డి, రాంబాబు, రామ్మూర్తి గౌడ్, సందీప్, మధు, తదితరులు ఉన్నారు. ఆత్మకూర్ఎస్‌లో శనివారం రంజాన్ పర్వదినం కావడంతో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రావాలలో ఘనంగా పండుగను ముస్లీం సోదరులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు మసీద్‌లలో ప్రత్యేక పూజలు నిర్వహించి నవాజు చేశారు. ఒకరినోకరు అలింగనం చేసుకుని పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు ముస్లీం సోదరులకు పండుగ శుభకాంక్షలు తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

( మొదటి పేజీ తరువాయి)

ముస్లిం సోదరులకు వివిధ పార్టీల నాయకుల శుభాకాంక్షలు..... రంజాన్ పండుగ సందర్భంగా నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఈద్గా వద్ద జరిగిన నమాజ్‌లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ముస్లీంల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి,వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్స్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్, సీపీఎం పట్టణ కార్యదర్శి నాగారపు పాండు, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు ఎస్‌కే. అలీ తదితరులు పాల్గొన్నారు. ఈద్గాలో మౌలిక వసతులు కల్పించాలని వినతి.... హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఈద్గా వద్ద, ఉస్మానియా మసీద్‌లో త్రాగునీటి సౌకర్యం,



ప్రహరిగోడ నిర్మాణానికి నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ముస్లీం మైనార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే. మన్సూర్‌అలీ, ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇండియాన్ టాలెంట్ ఓలంపీయాడ్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



**హుజూర్‌నగర్,ఏప్రిల్22,మనంన్యూస్ః**

పట్టణంలోని పర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్‌నేషనల్ పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు ఆల్ ఇండియా టాలెంట్ ఓలంపియాడ్ తుది ఫలితాల్లో ర్యాంకు ప్రభజనం సృష్టించారు. శనివారం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసీ ప్రకాష్ మాట్లాడుతూ.... ఓలంపియాడ్ టాలెంట్ ఫలితాల్లో పర్ల్ ఇన్ఫినిటీ పాఠశాలకు చెందిన మాథ్స్ విభాగంగా 24, సైన్స్ విబాగంలో 13, ఇంగ్లీష్ విభాగంలో 12 మెడల్స్ సాధించారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు చదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులను మా పాఠశాలలో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అలసత్వంతో..నష్టం అపారం..!!

( మొదటి పేజీ తరువాయి)

చాలా వరకు తడిసిపోయింది. కల్లాల వద్ద రోడ్లపై ఆరబోసిన ధాన్యం ఒక్కసారిగా నీటీ ప్రవాహంతో కొట్టుకునిపోవడంతో కర్షకుల ఆశ నీరుగారిపోయింది.... అయితే తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లోకి అధికంగా విక్రయానికి వచ్చింది..... ఉరుముల మెరుపులతో కురిసిన భారీ వర్షానికి బస్తాలలో నింపిన ధాన్యం సైతం పూర్తిస్థాయిలో తడిసిపోయింది...... అయితే ఒక ఆత్మకూర్ఎస్ మండల పరిధిలోనే ఎక్కువగా ధాన్యం తడిసినట్లు తెలుస్తుంది....కందగట్ల గట్టికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్వయంగా ప్రారంభించారు.... మండలంలో ఉన్న కేంద్రాలలో ఇప్పటివరకు 300 బస్తాలు కాంట వేశారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన...... అధికారుల అలసత్వం వలన లేటుగా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించడంతో జరగాల్సిన నష్టం తమకు జరిగిందని, కొందరు అన్నదాతలు లబోదిబో అంటున్నారు.......అదేవిధంగా కొన్ని సెంటర్లలలో టర్పన్లు సరిపడాలేకపోవడంతో కూడా ధాన్యం తడిసిపోయింది..... అయితే ఒక్కసారిగా ఆకాల వర్షం పడటంతో వరి రాసుల కిందకు నీరు చేరుకున్నాయి..... జిల్లాలో ఆకాల వర్షంతో రైతులు ఆధైర్య పడకుండా బరోసా కల్పించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశించినట్లు తెలుస్తుంది.... ఇప్పటికే తడిసిన ధాన్యం ఎంతమేరకు అని అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు సమాచారం..... ఇప్పటికైన సెంటర్ నిర్వహకులు సకాలంలో కొనుగోలు పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నదాతలు అంటున్నారు. అంతే కాకుండా ఇప్పటివరకు వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని ఏలాంటి ఆంక్షలు పెట్టకుండా ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అన్నదాతలు కోరారు.

**ధాన్యం కేంద్రానికి తీసుకువచ్చి పదిరోజులు అవుతుంది: జాకటి పెద్దరాములు రైతు**



తాను పండించిన 10 పుట్ల వరి ధాన్యాన్ని గట్టికల్ ఐకేపి కేంద్రానికి విక్రయించేందుకు తీసుకుని వచ్చి పది రోజులు అవుతుంది.. అయితే.... ఐకేపి సెంటర్‌ను లేటుగా ప్రారంభించడంతో విక్రయానికి తీసుకుని వచ్చిన ధాన్యం మొత్తం తడిసి ముద్దఅయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

## గీత కార్మికుడికి మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ చేయుత



**మోత్కూర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గీత కార్మికుడికి మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ చేయూత మోత్కూర్ ఏప్రిల్ 22 న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గీత కార్మికుడికి మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. ఇటీవల మున్సిపల్ కేంద్రానికి చెందిన గీత కార్మికుడు కారు పోతుల లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ ని ఆశ్రయించగా దాతలు ,సభ్యులు అందించిన రూ. 72,700 శనివారం లక్ష్మణ్ కు స్వయంగా మన మోత్కూర్ స్వచ్ఛంద సేవ సంస్థ చెక్కు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహా మాట్లాడుతూ సోషల్ మీడియాలో మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ నిరుపేదలకు ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న మన మోత్కూర్ సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న ,పన్నాల శ్రీనివాస్ రెడ్డి ,కోమటి మచ్చ గిరి, మెట్టు మంగేష్, ఎడ్ల శ్రీనివాస్ ,ఆరే శ్రీనివాస్ ,పోచం ప్రవీణ్ ,కోమటి జనార్ధన్, కొప్పుల రవీందర్ రెడ్డి, కారుపోతుల శ్రీను ,నల్ల మధు, గుండు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**– పాల్గొన్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే – శుభాకాంక్షలు తెలియజేసిన పట్టణ ప్రముఖులు**

**నల్లగొండ, ఏప్రిల్ 22 (మనం ప్రతినిధి) :** రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మునుగొడ్ రోడ్డు ఈద్గా దగ్గర సామూహిక ప్రార్థన ల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,భువన గిరి ఎం.పి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఎస్.పి. అపూర్వ రావు.మున్సిపల్ చైర్మన్ యం. సైది రెడ్డి.'ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయిక రంజాన్ మాసం అని, అల్లా కష్టాలను తొలగించి, శాంతి, సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ముస్లిం సోదరులకు వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.'ఈ కార్యక్రమం లో శాంతి కమిటీ కార్యదర్శి హఫీజ్ ఖాన్,మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీసెస్



అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డా. ఏ. ఏ.ఖాన్, జాఫర్ ఈద్గా కమిటీ చైర్మన్ రహీం ఖాన్, నిరంజన్ వలి, జమాల్ ఖాద్రి, గుత్తా అమిత్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి

**నకిరేకల్, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** ముస్లిం మైనార్టీ ప్రజలకు పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. జాఫర్, ఎస్.ఎం. వలీ, ఎం.డి. ఫహీమ్, ఎస్.కె. అమీర్ పాషా, ఎస్.కె. ఖలీల్ వారి ఆహ్వానం మేరకు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



# నకిరేకల్ నియోజకవర్గ ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్

**నకిరేకల్, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** రోజు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ని ఈద్గా వద్ద ఈద్ – ఉల్ – ఫిత్ర్ ప్రార్ధనల అనంతరం మౌలానా రషీద్ మరియు ముస్లీం సోదరులను కలిసి ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ చెప్పి మాట్లాడుతూ...ముస్లీం మైనారిటీ లకు కాంగ్రెస్ హయాంలో నే న్యాయం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 4%రిజర్వేషన్లు అమలుచేసిందని దాని వల్ల ఎంతో మంది లబ్ది పొందారని, కేసీఆర్ 12% రిజర్వేషన్లు ఇస్తామని మాయమాటలు చెప్పి మభ్యపెడుతు ఇప్పటి వరకు దాని గురించి మాట్లాడటం లేదు అని, అత్యంత పేదరికం లో ముస్లిం సోదరులకు ఒక్క ఇళ్ళు కట్టిన పాపాన పోలేదని వారికి స్వయం ఉపాధి కోసం రుణాలు కూడా ఇస్తలేరని ఆ అల్లా దయతో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని



మనందరికీ ప్రభుత్వం లో అందరికి న్యాయం జరుగుతుందని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి,ఎండి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , వంటెపాక నక్షత్ , పందిరి సతీష్ , చెరుపల్లి సైదులు , పశుపతి తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుడిబండ గ్రామంలో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి

**కోదాడ, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** మండల పరిదిలోని గుడిబండ గ్రామంలో ముస్లిం సోదర సోదరీమణులకు,మత పెద్దలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి.ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ శాంతియుత వాతావరణంలో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని కులమతాలకతీతంగా,ప్రాంతాలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్న సీఎం కేసీఆర్ మహానీయుడని అలాంటి సీఎం కేసీఆర్ కి అదేవిధంగా నియోజకవర్గ ప్రజలంతా హిందూ ముస్లిం క్రైస్తవ అనే తేడా లేకుండా సోదరభావంతో కలిసిపోయేలా శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకునేలా అందరినీ సోదరభావంతో చూస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కి అందరూ అండగా ఉండాలని.ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికీ ఉండాలని మళ్లీ మళ్లీ వారి నాయకత్వాన్ని బలపరచాలని ఆ అల్లా ఆశీస్సులతో వారు విజయం సాధించాలని



ముస్లిం సోదర సోదరీమనులంతా ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్,గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం,షేక్ రఫీ,మౌల్ సాహెబ్ మౌలానా, రఫీ,బాబిన్,శంశుద్దీన్, గౌసుద్దీన్,గౌస్ బాబా,రహీముతుల్లా,ముస్లిం మతపెద్దలు,మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షాదక్షతకు ప్రతీక ఈద్ – ఉల్ – ఫితర్

**– మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండగ రంజాన్**

**– రంజాన్ వేడుకలో నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం**



**నకిరేకల్, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** ఈ రోజు రంజాన్ పర్వదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మసీదు వద్ద నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ..నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని అన్నారు.నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.రంజాన్ పండుగ సందర్భంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 08వ వార్డుకి చెందిన అబ్బాస్ గారి స్వగృహంలో ఏర్పాటు చేసిన వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**చండూర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** మున్సిపల్ కేంద్రంలో రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందువులు ముస్లిం సోదరులు ఒకరికొకరు కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చండు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, కౌన్సిలర్లు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిజోలా చెస్ పోటీలు

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 22 మనం న్యూస్:** ఈ నెల 23న జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యం లో, రాష్ట్ర అసోసియేషన్ సహకా రంతో పట్టణం లోని టిటిడి కళ్యాణ మండపంలో టిజోలా చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అండర్ 15 చెస్ పోటీలలో పాల్గొనే బాలబాలికలు ఉదయం 10 గం. లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 8555008996, 9394753343లను సంప్రదించాలని తెలిపారు.



## బీబీనగర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



**బీబీనగర్, ఎప్రిల్ 22 (మనం న్యూస్) :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దర్గాల వద్ద ముస్లిం మతస్తులు ప్రత్యేక నమాజ్ లు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి , ఎస్సై సైదులు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అద్యక్షులు మల్లగారి శ్రీనివాస్ మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, ఉపసర్పంచ్ దస్తగిరి, బీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు నారగొని మహేశ్ గౌడ్ , వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్ , పొట్ట అంజి, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అద్యక్షులు ఎలుగల నరేందర్ నాయకులు మోయిన్, కాసుల రఘునందన్ గౌడ్, మిట్టు, మస్తాన్, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేశ్ , ముస్లిం మత పెద్దలు ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మనువాదాన్ని వ్యతిరేకిద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
## పూలే అంబేడ్కర్ జాతరకు హాలియా నుండి తరలి వెళ్దాం



**హాలియా, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** భారత దేశంలో కుల వ్యవస్థ కూకటివేలతో పీకి వేయాలని కుల వ్యవస్థకు మూలమైన మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని నల్గొండలో ఈనెల 28వ తేదీన జరిగే పూలే అంబేడ్కర్ జాతరకు హాలియా నుండి వేలాదిమంది తరలివస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, బీసీ సంగం జిల్లా నాయకులు కాకునూరి నారాయణ, మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండల్ తెలిపారు. ఈరోజు హాలియా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రమ్ దగ్గర పూలె, అంబేడ్కర్ జనజాతర కరపత్రాలు సామాజిక ప్రజా కుల సంఘాలతో కలిపి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బండ కులాలలో ఉన్న సాంస్కృతిక దళాలను ఒకే వేదిక మీదికి తీసుకొచ్చి ప్రదర్శింపజేయడం రాష్ట్రస్థాయి నాయకులు కవులు కళాకారులు మేధావులు ప్రసంగాలు ఆట ఆట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 28న ఉదయం 10:00 నుండి సాయంత్రం వరకు నల్లగొండలోని ఎస్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జాతర నిర్వహించబడుతుందని తెలిపారు. నేడు దేశంలో మనస్మృతి ఆధారంగా పాలించాలనే ఆధునిక భారత రాజ్యాంగం అని అంటున్నారని వారి నుండి ఈ దేశాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. కార్మిక ఉద్యోగ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు జయప్రదం కోసం కంకణం కట్టుకొని ప్రయత్నించాలని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న సాంస్కృతిక బృందాలను తరలించరున్నట్లు తెలిపారు. మనిషిని మనిషిగా చూడాలని కులం పేరా మతం పేరా ద్వేషించడం దూషించడం దాడి చేయడం చంపి వేయడం మానుకోవాలని అలాంటి రాక్షస మూకలను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ జాతరకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం గారు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పేట్లు స్కైలాబ్ బాబు, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు సుంకిరెడ్డి నారాయణరెడ్డి పగడాల నాగేందర్ అంబటి నాగయ్య స్కైబాబా అనిత కుమారి చక్రారి రామరాజు మందడి సైదిరెడ్డి బుర్ర సుధాకర్ అనేకమంది పాల్గొననునట్లు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు రాజా రమేష్ యాదవ్, మాలమహానాడు జిల్లా నాయకులు నమలింగయ్య, దళిత నాయకులు బూడిద విజయ్, బొజ్జ చిన్న మాదిగ, దొంతాల నాగార్జున. ఆకారపు నరేష్. లింగాల ప్రభాకర్,జాతవత్ రవినాయక్, కేతేపల్లి మురళి, కొండేటి నీలయ్య, కాశి, యడవల్లి సంత్, పొదిల వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండలంలో 6వ రోజు ఐకేపీ వీఓఏ ల నిరవధిక సమ్మెకు బిఎస్పి పార్టీ సంఘీభావం

### – నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి



**చిట్యాల, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** వి ఓ ల సమస్యలను వెంటనే పరిష్కారించాలని బిఎస్పి నియోజక వర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి అన్నారు.చిట్యాల పట్టణ కేంద్రంలో ఆరవ రోజు శనివారం విఓఏల సమ్మెకు బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి మద్దతు తెలుపుతు మన తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఆశతో పోరాడి తెలంగాణను తెచ్చుకుంటే నిరాశే మిగిలిందని ఎన్నో ఏళ్ల తరబడి గ్రామ స్థాయిలో 200 రూపాయల నెల జీతంతో ఐకెపి వివోఏ లుగా పనిచేస్తున్నప్పటికీ నేటికీ 3900 రూపాయలను పెంచింది అది కూడా మూడు నెలలకు ఆరు నెలలకు ఒకసారి ఇస్తూ అనేక రకాలుగా పని ఒత్తిడికి గురిచేసి కనీస వేతనం ఇవ్వకుండా కనీస భద్రత కల్పించకుండా వాళ్ళని వారి కుటుంబాలని రోడ్డు పాలు చేసి కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందిందని కెసిఆర్ కు మాత్రమే నెల జీతం నాలుగు లక్షల పైనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ బహుజన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేద ఉద్యోగస్తుల పైన ప్రభుత్వంకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలియజేశారు .రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న వివోఏల సమ్మెకు మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ ఉంటుందని తెలియజేశారు ఏదైతే విఏవోలు వారికి కనీస వేతనం 26,000 కేటాయిస్తూ ఉద్యోగస్తులు గుర్తించాలని వారికి ఆరోగ్య భీమా కల్పించాలని వారు చేస్తున్నటువంటి అన్ని డిమాండ్ ను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున విఓఏ వాళ్లకు మద్దతుగా ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గ్యార శేఖర్, మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య,విఓఏ మండల అధ్యక్షులు ఎదుళ్ల లక్ష్మి, ఉపాధ్యక్షులు గుడిసె పద్మ, బంగాళ వనజ కుమారి, ప్రధాన కార్యదర్శి గుడిసె సువర్ణ, సహాయ కార్యదర్శి పాకల సత్యనారాయణ, దేశపాక సత్తమ్మ, కోశాధికారి వడ్డగానే విజయ, ఏరుకొండ వెంకన్న, బీఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షాదక్షతకు ప్రతీక ఈద్ – ఉల్ – ఫితర్

### –కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య

**నకిరేకల్, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని, రంజాన్ పర్వదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మసీదు వద్ద నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.



## భువనగిరి నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి



**భువనగిరి, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** భువనగిరి పట్టణంలో శనివారం ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఈద్–ఉల్– ఫితర్ నమాజ్ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని, తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయని ఆయన తెలిపారు. అలాగే పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బైక్ పై ర్యాలీగా బయలుదేరి ముస్లిం సోదరుల స్వగృహాలకు వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి వారితో షీర్ కుర్మా ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు

### – అకాల వర్షానికి ఎలాంటి పంట నష్టం వాటిల్లలేదు



**మునుగోడు, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** మునుగోడు మండల పరిధిలోని ఐకెపి, పిఎసిఎస్ సెంటర్ల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా మండల తహశీల్దార్ కృష్ణారెడ్డి శనివారం తన రెవిన్యూ బృందంతో కలిసి కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం వల్ల కొనుగోలు కేంద్రంలో ఎలాంటి పంట నష్టం వాటిల్లలేదని నిర్ధారించారు. రెండు రోజులు ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ రైస్ మిల్లర్స్ యజమానియాలతో మాట్లాడి ధాన్యాన్ని మిల్లులో దిగుమతి చేసుకోవడానికి ఒప్పించారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ నరేష్, ఏపిఎం శ్రీదేవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ దుర్గ మహేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది సుఖేందర్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 20 వేలు ఆర్థిక సహాయం



**బీబీనగర్, ఎప్రిల్ 22 (మనం న్యూస్) :** భువనగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన గడ్డం రమాదేవి ఆశా వర్కర్ గా పని చేస్తు జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో రమాదేవి ఇటీవల అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. ఈ సందర్భంగా శనివారం బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణ రెడ్డిని తన నివాసంలో కలిసి సమస్యను తెలిపారు. వెంటనే గూడూరు నారాయణ రెడ్డి పౌండేషన్ ద్వారా రమాదేవికి రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధితురాలు నారాయణ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాన్‌పహాడ్ దర్గాలో రంజాన్ వేడుకలు



**పాలకీడు/గరిడేపల్లి,ఏప్రిల్22, మనంన్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ముస్లీంల పవిత్ర పండుగ రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాన్‌పహాడ్ దర్గా వద్ద ముస్లీంలు సామూహిక ప్రార్థనలు నిర్వహించి ఒకరికిఒకరు పండుగ శూభకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండలంలో ముస్లీంలు మసీద్‌ల్లో సామూహిక ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్. మహబూబ్‌పాషా, అబ్దుల్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు





**చింతపల్లి ఏప్రియల్ 22 (మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటేశ్వరనగర్(మాల్), కుర్మపల్లి,తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు ఈద్గా వద్దకు చేరుకొని శనివారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించుకున్నారు.ఈ మేరకు చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్‌కుమార్, గొడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్‌లు ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అంగిరేకుల గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎండి.మజహర్ అలీబేగ్(పాష), ఎండి.అజీం, ఇలియాస్, ఇమ్రాన్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అంగిరేకుల జగదీష్, ఎండి.ఖలీల్‌బేగ్, ఎండి.రషీద్(కిరాణ వ్యాపారి), మదారు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 51 వేల విరాళం

**బీబీనగర్, ఎప్రిల్ 22 (మనం న్యూస్) :** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన పుట్ట ఆంజనేయులు – అరుణ దంపతులు తమ వంతు సహాయంగా రూ. 51వేల నగదు విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మి పద్మావతి శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా శనివారం దాతలు తమ కుటుంబ సభ్యులు శివ ప్రసాద్ – మౌనిక, శ్రీకాంత్ – మమతతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన అంజనేయులు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు , ఆలయ ధర్మకర్తలు బచ్చు అశోక్ కుమార్ గుప్త ,సోము రమేష్ కురుమ ,డబ్బికార్ రాజేశ్వర్, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మడుపు రాకేష్ ,నాయకులు తమ్మలి ఇస్తారి యాదవ్, సిలివేరు భాను ప్రసాద్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ సభను విజయవంతం చేయాలి: నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంగిరేకుల గోవర్ధన్

**చింతపల్లి ఏప్రియల్ 22(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) పేరికకులస్థుల ఆధ్వర్యం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని దేవరకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంగిరేకుల గోవర్ధన్‌పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణతో పాటు కోదాడ మున్సిపాల్ ఛైర్మన్‌శీరిష లక్ష్మీనారాయణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు, తదితర ప్రముఖులు హాజరువుతున్నారన్నారు. పేరిక కులస్థులసమస్యల సాధన కోసం సమిష్టిగా ఉండి ప్రభుత్వంపై పోరాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అంగిరేకుల జగదీష్, అంగిరేకుల శ్రీకాంత్, సత్యనారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

**– ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**కేతేపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండలం బొప్పారం గ్రామ సర్పంచ్ కర్ర ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి 30 మంది నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ... తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు పార్టీలో చేరిన వారిలో దుర్గం దుర్గయ్య, దుర్గం కృష్ణ, బట్ట సైదులు, దుర్గం అనంతమ్మ, బట్ట విజయ్, బట్ట మల్లమ్మ గొల్లం లింగమ్మ తదితరులు ఉన్నారు.

## ప్రకృతి పరిరక్షణ మనందరి సామాజిక బాధ్యత

**– ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి**



**భువనగిరి, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** మన పూర్వీకులు మనకు సంపాదించిన ఆస్తులలో పకృతి ప్రధానమైనదని దానిని రక్షించుకునేందుకు మనమందరం నిరంతరం కృషి చేయాలని ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కాచరాజు మినీ హాల్ లో జరిగిన ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పకృతి , పర్యావరణం పూర్తిగా పాడైపోయిందని ఆయన అన్నారు. నేడు రియల్ ఎస్టేట్ పేరుతో వ్యాపారులు, అభివృద్ధి పేరుతో చెట్లను నరకడం చాలా విచారకరమని ఆయన అన్నారు. భవిష్యత్ తరాలకు మనం అందించే పర్యావరణం చాలా విషపూరింగా ఉందని ఆయన అన్నారు. ఫార్మా కంపెనీలు విడుదల చేసే విషవాయువులు, భూమిని, నీటిని, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో సామాజిక ఉద్యమ నాయకులు కాచరాజు జయప్రకాష్, మధు శ్రీ వాత్సవ్, జంపాల అంజయ్య, కొడారి వెంకటేష్, మొయినుద్దీన్,కడారి రమేష్ బాబు,శిరీషా పాల్గొన్నారు

## మమ్మరంగా ఐకేపీ వీవోల ధర్నా

**సమస్యల సాధన కోసం ప్రభుత్వం సహకరించాలి**



**చింతపల్లి ఏప్రియల్ 22(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలో ఐకేపీ వీవోలు పెద్ద ఎత్తున శనివారం ఆందోళన చేపడుతున్నారు. ఈ సందర్భంగా వీవోలందరూ తమకు నెలసరి వేతనం రూ.26000 వరకు పెంచి ఉద్యోగభద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా వీవోలకు కనీస వేతనం అందించిసీనియర్లకు సీసీలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. ఆరు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ అధికారులునిర్లక్ష్యంగా వ్యవరించడం సరికాదన్నారు. చెవులకు పూలు పెట్టుకోని ప్రభుత్వానికీ వ్యంత ఈ ధర్నాలో శంకరమ్మ, సందపట్ల విజయరాణీ, ఎస్.మేఘమాల, కవిత, శ్రీలత, పావని, జంగయ్య, సరస్వతీ, శ్రీనివాస్, ధనలక్ష్మి, నిర్మల సులోచన పాల్గొన్నారు.